క్లుప్తంగా

దొడ్డా నారాయణరావు మృతికి సంతాపం

నల్లగొండ టౌన్ : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు మృతికి ఆ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పార్టీ పట్టణ కార్యదర్శి కెఎస్.రెడ్డి శనివారం సంతాపం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడారు. నారాయణరావు పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నో రాజకీయ పదవులు పొంది సేవ చేశారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటని ఆయన సేవలను కొనియాడారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎల్‌వీ యాదవ్


ఎల్‌వీ యాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

నల్లగొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఎల్వీ.యాదవ్‌ను నియమిస్తూ శనివారం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌వీ యాదవ్ మాట్లాడారు. సంఘం బలోపేతం, బీసీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం నాయకులు


మంత్రులకు మిఠాయిలు తినిపిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ టౌన్ : బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లను ఆర్డినెన్స్ ద్వారా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లను జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కేశబోయిన శంకర్ ముదిరాజ్, నకిరేకంటి కాశయ్యగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, జిల్లా ఆదినారాయణ, సాయిబాబ, చొల్లేటి రమేష్, నకిరేకంటి లాలయ్యగౌడ్, ఎరుకల శంకర్, బండారు గోవర్ధన్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

చిట్యాల : మండలంలోని ఆరేగూడెంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందలేదని గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం నిరసన తెలిపారు. వెంటనే మరోసారి సమీక్ష జరిపి ఇండ్లు లేని పేదలను గుర్తించి లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని వారు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. నిరసన తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నందిపాటి నర్సింహ, నందిపాటి అరుణ్, రేణుక, దొడ్డి నిర్మల, నందిపాటి చిన్ననర్సింహ, దొడ్డి బీరయ్య, నందిపాటి శివకుమార్ తదితరులున్నారు.

సభను విజయవంతం చేయాలి

శాలిగౌరారం : రేషన్‌కార్డుల పంపిణీ పథకం ప్రారంభోత్సవంలో భాగంగా ఈ నెల 14న తిరుమలగిరిలో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నరిగె నర్సింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, రవి, వీరభద్రం, జహంగీర్, అశోక్, రమేశ్ పాల్గొన్నారు.

ఈ కాల్వలో నీరు పారేదెలా


వనిపాకల గ్రామశివారులో చెట్లు, పూడికతో నిండిపోయిన ధర్మారెడ్డిపల్లి కాల్వ

చిట్యాల: మండలంలోని పలు గ్రామాలకు సాగునీటిని అందించే ధర్మారెడ్డి కాల్వ పూడిక, కంపచెట్లతో నిండిపోయి ఆనవాళ్లు లేకుండా పోయింది. వర్షాకాలంలో హైదరాబాద్ నుంచి వచ్చే మూసీ నీటితో ధర్మారెడ్డిపల్లి కాల్వ ద్వారా నీరు పారుతుంది. ఈ కాల్వ చిట్యాల మండలంలోని శివనేనిగూడెం, వనిపాకల, వట్టిమర్తి గ్రామాల మీదుగా వెళుతుంది. ఈ కాల్వ ద్వారా ప్రవహించే మూసి నీటితోనే ఆయా గ్రామాల్లోని పలు చెరువులు నిండుతాయి. వనిపాకల గ్రామంలోని చెరువులోకి వచ్చే ధర్మారెడ్డిపల్లి కాల్వ పూడిక, కంపచెట్లతో నిండిపోయి కాల్వ ఆనవాళ్లు లేకుండా పోయింది. దీంతో ఈ కాల్వలో నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా పోయింది. వనిపాకల కింది గ్రామమైన వట్టిమర్తి చెరువులోకి కూడా నీరు వచ్చే పరిస్థితి లేదు. సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుని ధర్మారెడ్డిపల్లి కాల్వలో పూడిక, చెట్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

అధ్వానంగా లింక్‌రోడ్డు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామం నుంచి కేతేపల్లి మండలంలోని ఇనుపాముల వరకు వెళ్లే లింక్‌రోడ్డు అధ్వానంగా మారింది. సుమారు 3కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డు గుండా ఇరుగ్రామాల రైతులు తమ వ్యవసాయ భూముల వద్దకు ప్రతి నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఏమాత్రం చిన్న వర్షం పడినా రోడ్డు అంతా చిత్తడిచిత్తడిగా మారి నడవలేని పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు బురదమయంగా మారి అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉంటుంది. ఈ దారిలో రెండు గ్రామాల రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించడానికి, ఎరువులు తీసుకెళ్లడానికి ట్రాక్టర్లు, ఆటోలు ప్రయాణిస్తుంటాయి. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును బీటీగా మార్చాలని ఇరు గ్రామాల రైతులు కోరుతున్నారు.


చందుపట్ల - ఇనుపాముల మధ్య చిత్తడిగా మారిన లింక్‌రోడ్డు

30పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తా

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి : మండల కేంద్రంలో 30పడకల ఆసుపత్రిని త్వరలో మంజూరు చేయిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తిప్పర్తిలోని పీహెచ్‌సీలో రూ.20లక్షలతో నిర్మించిన అదనపుహాల్‌ను శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మండల కేంద్రంలో ఆరు పడకల ఆసుపత్రి ఉండడంతో ఇబ్బందికరంగా ఉందని, దీని స్థాయిని 30పడకలకు పెంచి నూతన భవనాన్ని నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా 30పడకల ఆసుపత్రికి సంబంధించి ప్రతిపాదనలు పంపిచాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ, నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, తహసీల్దార్ పరశురాం, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


తిప్పర్తి : పీహెచ్‌సీలో అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు

50వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుచేయాలి

నల్లగొండ : ఆయిల్‌పామ్ 50వేల ఎకరాలకు పైగా సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఉద్యానశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ ఇతర ఉద్యాన పంటలు సాగు చేసేలా ప్రోత్సాహించాలని ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి, పతంజలి డీజీఎంలను ఆదేశించారు. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఆగస్టులో ప్రారంభించాలని పతంజలి కంపెనీ వారిని ఆదేశించారు. సమావేశంలో పతంజలి డీజీఎం యాదగిరి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెర్వుగట్టు గ్రామపంచాయతీ దుకాణాలకు వేలం

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు గ్రామపంచాయతీకి చెందిన దుకాణాలకు ఈ నెల 13న వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఎనిమిది దుకాణాలకు టెండర్ ఏర్పాటు చేసినట్లు, ఆసక్తి ఉన్న వారు టెండర్‌లో పాల్గొనాలని కోరారు. ఈ వేలాన్ని ఎంపీఓ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి వెల్లడించారు.

నేడు మెగా కంటి వైద్యశిబిరం

మర్రిగూడ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ వైద్యశిబిరానికి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి సీఐ బి.రాజు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్ కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినముసయ్య, ఎస్‌ఐ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మేతరి యాదయ్య, పాశం సురేందర్‌రెడ్డి, ఐతపాక జంగయ్య, నవీన్, శ్రీనివాస్, లవకుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న స్వయం సేవకులు

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన వీహెచ్‌పీ అధ్యక్షుడు శిగ స్వామి ఇటీవల మృతి చెందాడు. శనివారం స్వయం సేవకులు, బీజేపీ క్షేత్ర నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.75వేల ఆర్థికసాయం అందజేశారు.
మండల కేంద్రానికి చెందిన యనమల్ల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడితో పాటు చదువుకున్న పూర్వవిద్యార్థులు స్పందించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.61వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చంద్రయ్య, జె.వెంకటేశ్వర్లు, పూల రజనీకాంత్, షణ్ముఖచారి, బక్కులు శ్రీనివాస్, వి.యాదగిరి, జి.కుమార్, జి.శ్రీనివాస్‌చారి, డి.నారాయణ, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కార్మికుడి మృతి

చిట్యాల : ఓ రసాయన పరిశ్రమలో పనిచేసే కార్మికుడు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందగా కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ వెంకటయ్య శనివారం తెలిపారు. ఏఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిట్టంపల్లి గ్రామ శివారులో గల సైమైడ్ రసాయన పరిశ్రమలో గత కొంతకాలంగా జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన శిగ్రాయ్ లోహ్రా(19) కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతడికి జ్వరంతో పాటు వాంతులు రావడంతో తీవ్ర అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో వైద్య చికిత్సకు గాను శుక్రవారం చౌటుప్పల్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్య చికిత్సకు గాను నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందాడు. మృతుడి సోదరుడు సూక్రామ్ లోహ్రా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

తెలంగాణ మీ సేవా ఆపరేటర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక


ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు

నల్లగొండ : పట్టణంలోని లెక్చరర్స్ భవన్‌లో శనివారం తెలంగాణ మీ సేవా ఆపరేటర్స్ అసోసియేషన్ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా సూరారపు సైదులు, ఉపాధ్యక్షులుగా తొలకొప్పుల యాదయ్య, ఎ.నర్సింహ, బి.రవీందర్, జనరల్ సెక్రటరీగా పి.వేణు, జాయింట్ సెక్రటరీగా కె.అరవింద్, ఆర్గనైజర్లుగా బి.సుమన్, గిరిబాబు, షఫియుద్దీన్, ట్రెజరర్‌గా ఎస్.భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీపాతి భాస్కర్ ఎన్నికయ్యారు.

నేడు ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నార్కట్‌పల్లి : మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో జువ్విగూడెం మినహా 28 గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేయనున్నారు. మండలంలో 540 ఇళ్లు మంజూరు కాగా 67ఇళ్ల నిర్మాణాల శంకుస్థాపనలో పాల్గొననున్నారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం


సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నల్లగొండ: సామాజిక న్యాయం పాటిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, బొజ్జ శంకర్, జూలకంటి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్‌బాబు, మారగోని నవీన్‌గౌడ్, ఆలకుంట్ల నాగరత్నంరాజు, ఇంతియాజ్, శ్రీనివాస్, ఆమీర్, గంగుల సైదులు, సమద్, కత్తుల కోటి, ఇబ్రహీం, గురిజ వెంకన్న, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్, మామిడి కార్తీక్, జహంగీర్ బాబా, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్‌రెడ్డి, పాదం అనిల్, వజ్జ రమేష్‌యాదవ్, అశోక్, జలంధర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, శ్రీనివాస్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కేతేపల్లి : వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని ఎస్‌ఐ సతీష్ కోరారు. శనివారం రాత్రి మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో నల్లగొండ పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత నియమాల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహనం లేకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, పోలీసు సిబ్బంది దేవసహాయం, వెంకటేశ్వర్లు, జనార్దన్, అభిజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌ఐ సతీష్

ఘనంగా కాళికామాత విగ్రహం ఊరేగింపు


అమ్మవారి విగ్రహం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నకిరేకల్ : పట్టణంలోని సంతోషనగర్‌లో గల శ్రీకాళికామాత ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ధర్మకర్తలు స్థానిక శివాలయం నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకవచ్చారు. అనంతరం అమ్మవారికి వడిబియ్యం పోశారు. ఊరేగింపు కార్యమాన్ని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్యశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. ఈ వేడుకల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర రవిశంకర్, ఆలయ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్, శివాలయ చైర్మన్ ఉప్పల రమేష్, గౌరవ అధ్యక్షుడు కందాల లక్ష్మీనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, గోగికార పరమేష్, బచ్చు శ్రీనివాస్, పల్లెర్ల యాదగిరి, వంటిపాక అంబేద్కర్, ఊర శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లీన్ హోమ్.. గ్రీన్ హోమ్

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆదిమల్ల మణిరాజు ఏడేళ్ల నుంచి పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో చెట్లు ముఖ్యమైన వనరు అని, సకల జీవకోటికి ప్రాణాధారమైనవి మొక్కల (చెట్ల)ను సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని 'క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్' ప్రోగ్రాం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 36వేల మొక్కలు నాటి సొంత ఖర్చులతో ఆటో కొనుగోలు చేసి తద్వారా వాటికి నీరు పోస్తూ సంరక్షిస్తున్నారు. ఈయన అవగాహన కల్పించి వివిధ ప్రాంతాల్లో దాదాపు రెండు లక్షల మొక్కలు నాటించి ప్రజలను సైతం పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా చేస్తున్నారు. పశుపక్షాదులు, కోతులు, ఇతర జీవుల కోసం ఇప్పటివరకు 41 రోజులపాటు రోజు ఐదు పండ్ల మొక్కలు నాటుతూ ముందుకు పోతున్నాను.


విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న మణిరాజ్



మొక్కల సంరక్షణకు పాటుపడాలి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు కోట్ల మొక్కలు నాటిస్తున్నా అవి పూర్తిస్థాయి సంరక్షించబడడం లేదు. కానీ నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యతను చేపట్టి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. ఇందులో భాగంగానే 'ఇది నా చెట్టు' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి జనంతోపాటు వ్యాపార సంస్థల సహకారంతో మొక్కలు నాటించి సంరక్షింపజేయిస్తున్నాను.
– మణిరాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఏపీలింగోటం, నార్కట్‌పల్లి మండలం

శాస్త్రీయ సమాజాన్ని రూపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

రామగిరి(నల్లగొండ): సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలు తొలగిపోవాలంటే శాస్త్రీయ సమాజాన్ని రూపొందించడం ఒకటే మార్గమని, అందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, మేధావులు, న్యాయవాదులు, పాత్రికేయులు, యువజనులు, విద్యార్థులు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పనిచేసే వారు కృషిచేయాలని జేవీవీ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన జేవీవీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2025- 26సంవత్సరానికి గాను జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, అదేవిధంగా జన విజ్ఞాన వేదిక రూపొందించే మాసపత్రిక, చెకుముకి చందాదారులను చేయించడం వంటి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఫెల్, రాష్ట్ర కమిటీ బాధ్యులు వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కనుకుంట్ల విద్యాసాగర్, దగ్గుపాటి విమల, జిల్లా కమిటీ బాధ్యులు మధుసూదన్, గౌతమి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలో 11ఏళ్లుగా సుపరిపాలన

నల్లగొండ టూటౌన్ : ప్రధాని నరేంద్రమోదీ 11ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించారని బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వ పాలన 11ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా శనివారం పట్టణంలోని 37, 13,14వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైతులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, దేశంలోని 80 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం అందిస్తుందన్నారు. గ్రామాల్లో రైతు వేదికలు, శ్మశానవాటికల నిర్మాణం, సీసీరోడ్లు, కల్పించింది కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని తెలిపారు. అనంతరం ఆయా కాలనీల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పట్టణ టూటౌన్ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, మాజీ కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, ఎం.కిషన్, శ్రీధర్, బీపంగి జగ్జీవన్, వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

వీధి వ్యాపారులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి



సర్వే ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న పూజర్ల శంభయ్య

నకిరేకల్ : ప్రపంచీకరణ ముప్పు చిన్న పట్టణాలకు వ్యాపించి పెద్దపెద్ద అంగళ్లు, షాపింగ్ మాల్స్ వీధి వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని, వారిని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య కోరారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులు వీధి వ్యాపారుల జీవనోపాధిపై శనివారం నిర్వహించిన సర్వేను ఆయన ప్రారంభించి మాట్లాడారు. లాభాపేక్ష ఏమాత్రం లేకుండా చిన్న మొత్తంలో రోడ్ల పక్కన సరుకులను విక్రయిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరువ్యాపారుల సాధక బాధకాలను సర్వేలో సమగ్రంగా అధ్యయనం చేయాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, సీనియర్ అధ్యాపకులు సీహెచ్ శ్రీను, ఉపేందర్, శివశంకర్, నర్సింహాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


చిట్యాల : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు


నల్లగొండ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గల ప్రగతి విద్యాలయంలో 2007-08 పదోతరగతి చదివిన విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఒకరితో మరొకరు పంచుకున్నారు. ఇకపై తరచుగా కలుసుకోవాలని, సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో విద్యాలయం కరస్పాండెంట్ గుత్తా మహేందర్‌రెడ్డి, హెచ్‌ఎం సాగర్ల లింగయ్య, ఉపాధ్యాయులు ఎండీ.బషీరోద్దీన్, ఎండీ.రఫీక్, సిలివేరు యాదగిరి, ఉయ్యాల చంద్రశేఖర్‌గౌడ్, శ్రీరాములు, యాదగిరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.
నల్లగొండ : పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు శనివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త కొలనుపాక గీతా రవికుమార్, ఎస్.కరుణాకర్, వి.నర్సింహరావు, సంజీవరెడ్డి, బాల మల్లయ్య, సంధ్య, షమీమ్, హరికృష్ణ, స్వప్న, సంతోష్, రాజేష్, రాజ్యలక్ష్మి, వనజ, దీప్తి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం దామోదర్‌రెడ్డి, గజవెల్లి సత్యం, చక్రపాణి, ప్రకాశ్, ప్రతాప్‌రెడ్డిలతో పాటు 50మంది పెన్షనర్ల జన్మదిన వేడుకలు చేశారు. కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్, జిల్లా అధ్యక్షులు జి.వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, రామలింగం, రంగయ్య, నారాయణరెడ్డి, జిల్లా పుల్లయ్య, సుధాకర్, ఎం.కేశవచారి, టి.రమేష్, ఎం.శేషారెడ్డి, శ్రీవిద్య, చక్రపాణి, టి.ప్రకాష్, భిక్షం, ఆజంఅలీ, గోపాల్‌రెడ్డి, పాండురంగం, మహేశ్వర్, బాలరాజు పాల్గొన్నారు.


పెన్షనర్లను సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు